## ఈ వారం కథ

— తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి

# కనకం గట్టెక్కిన వైనము



"... కొడుకు కోటాకొట్టి స్టేజెక్కితే క్రిష్ణపరమాత్మలా ఆనేవోడొరే."

"మనోడు నాటకాలూ గట్టా ఏసే వోడన్న మాట."

"ఈడి సంగతి నీకేం దెలుసు? అప్పట్లోనే ఈడికో ముండ ఉండేది."

"ఛా. నోరుముయ్యి."

"ముండంటే ముండ గాదనుకో. ఈడికంటే పుస్కరం పెద్దది. ఈణ్నే సర్దాగా ఉంచుకుందది. ఏరా."

"ఆ డొకడేనా–ఇద్దరూ జాయింటా?"

"నన్ను రానిచ్చేడేటీ! సైకిలెక్కి దొబ్బేసేవోడు."

"ఆ యెధవ నోరు ఇంక ముయ్యి. ఓ సిగరెట్టెందుకో."

సత్తిరాజు జేబులోంచి చార్మినారు తీసిచ్చాడు. కనకం వెలిగించుకున్నాడు. నారాయణ కేకేశాడు.

"ఇదో. రొం టీలు చెప్పి గంటయింది. ఇస్తావా పొమ్మంటావా?"

పోలీసు స్టేష నెదురుగా కేంటీన్‌లో కూచున్నారు ముగ్గురూ. కనకం ఎర్రటోపీ టేబిలు మీద పెట్టేడు. మిగతా ఇద్దరూ ఒళ్లో పెట్టుకున్నారు. కోటాకొట్టి స్టేజెక్కితే క్రిష్ణపరమాత్మలా గతంలో ఆనే 'లంజికొడుకు' కనకం, సత్తిరాజు, కనకం ఒకే ఊరు, ఒకే స్కూలు, ఒకే కాపీ కొట్టి ప్రస్తుతం ఒకే స్టేషను. కనకానికి నలభై ఏడు దాటేయి. నుదుటి మీద చిన్న నిలువు ఎర్ర బొట్టు పెడతాడు. ఇంచుమించుగా ముగ్గురిదీ ఒకే వయసు. ఇంతలో రెండు టీలు మూడుగా వచ్చేయి. టీలు చప్పరిస్తూండగా స్టేషను తుడిచే అప్పాయమ్మ టీ గ్లాసు పట్టుకుని ఒచ్చింది.

"టీ ఎవరికే?" అరిచాడు సత్తిరాజు.

21-2-92 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

క్లాసిక్
తల స్నానానికి
3 రకాలలో



తలస్నానానికి, నల్లనైన శిరోజాలకు
అమోఘమైనవి క్లాసిక్ వారి
హెర్బల్ షికాయ్, మందార,
రీటాలు. ఈ మూడు తల స్నానానికి
ప్రత్యేకం. అమోఘం. మీకు
ఆరోగ్యవంతమైన, పొడుగాటి
జుట్టుని ప్రసాదిస్తాయి. క్లాసిక్
తలస్నానపు వరప్రసాదాలు.

- చుండ్రును అరికడుతుంది.
- జుట్టు రాలటాన్ని ఆపుతుంది.

క్లాసిక్
కాస్మటిక్ ఇండస్ట్రీస్
1-82, చైతన్యపురి,
హైదరాబాదు-500036
OTS/CC/1004

"రాజుకండి."

"ఆడి పని బావుందిరా" అన్నాడు నారాయణ.

"అంజికొడుకు మూడొందలకి మించి లేదన్నాడు. ఇద్దరి కేసేడు. మొదటాడు చూసుకోలేదు. రొండోవాడూ చూల్లేదు. ఇద్దరు స్టూడెంట్లు చూసి తగులుకున్నారు. ఉతికేసే రెదవని."

"ఆడికి దెబ్బలు లెక్కేటి? లోప లెవరేశారు?"

"కుర్రాల్లే లాక్కొచ్చి పారేశారు."

ఇద్దరి మాటలూ వింటూ పరధ్యానంగా టీ తాగుతున్నాడు కనకం. కనకం మనసు ఇక్కడ లేదు. స్టేషన్లోనూ లేదు. టీ తాగి నారాయణ లేచేడు. టోపీ పెట్టుకుంటూ ఇద్దరి వేపూ చూస్తూ అన్నాడు.

"ఒస్తారా."

"పది నిముషాలు. నడుస్తాండు."

నారాయణ వెళ్లిపోయాడు. సత్తిరాజు మరో సిగరెట్టు వెలిగించి కనకానికో సిగరెట్టు అందిస్తూ అడిగాడు.

"ఊ. అలాగున్నావేట్రా! మాటా మంతీ లేదు."

"మబ్బరంగా గుండు గీయించుకుని పెత్తిరు పతెల్లి గుడి దగ్గిర అడుక్కోడం నయం"

"అయబాబోయ్. అసలు గొడవేటి?"

"ఎక్కడా దొరకనట్టు ఆ ఎదవ కొడుక్కిచ్చి చేశాను. ఆడికంటే లోపలేసిన రాజుగాడు నయం. జేబులు గొడితేనేం ఇంకోల్ల దగ్గిర అడుక్కోడు. ఛీ."

సత్తిరాజుకి అర్థవైంది.

"మళ్లీ ఒచ్చేడేటి?"

"ఆ డ్రాలేదు. అమ్మాయిని పంపేశాడు. తినేస్తన్నాడ్రా దాన్ని. పాపం దానికి నామొకం చూడ్డానికి సిగ్గేసిపోతోంది. ఆల్లమ్మ దగ్గిర కూచుని ఏడుపంట. ఆ డసలు మొగాడా ఆడ అంజికొడుకురా?

నా చెయ్యి నాకడానికి సిగ్గేనా లేదురా ఆడికి!"

"అయన్నీ వుంటే గొడవేం వుంది! నీ దగ్గిర తేరగాగాని మూలుగుతోం దనుకుంటున్నాడేమో. అసలు మొదటే మొండి చెయ్యి చూపించాల్సింది."

"సరే. ఆడి ఎదవ మొకం చూసిస్తావేట్రా? మనమ్మాయి ప్రిస్టేజీ పోద్దనీ, దాన్ని సరింగా చూడ్డనీ గదా. ఆర్నెల్లు అయిందో లేదో. అర్జంటుగా ఏడొందలు కావాలంటే చచ్చీచెడీ పదిరేను. ఇప్పుడిదీ.

నువ్వు దాన్నిసారి చూల్లేదు. బిక్కచచ్చిపోయింది."

"ఊ. ఈసారెంతకి బేరం?"

"పదేనొందలు."

"పొపెప్పుడొచ్చింది?"

"మొన్న. ఒరే సత్తీ నే జెబ్తున్నా. అల్లుడా గిల్లుడా...ఆణ్ని ఏదో ఓ రోజు మక్కె లిరగదన్ని బొక్కలో దోయిస్తా."

"అదిప్పుడు నేనే జెయ్యగల్ను. రేపొద్దున్నుంచీ నీ కూతురు నీ ఇంటోనే ఇంక. మన వీక్ పాయింటు అదే గదా."

కనకం మాట్లాడలేదు. ఉదయం డ్యూటీకొచ్చిన దగ్గిర్నించీ కూతురే జ్ఞాపకం వస్తోంది.

సైకిలెక్కబోతూంటే తలుపు పక్కన నుంచుని జాలిగా చూసింది. కనకానికి అల్లుడు తీసేసినా పోని ఆనెకాయలా తయారయ్యాడు. కూతురి పెళ్లి చేసి రెండేళ్లయింది. అల్లుడు మెకానిక్కు. బాగా సంపాయిస్తున్నాడు. కనకానికి ఇద్దరు కూతుళ్లు. రెండోది కూడా పెళ్లికి సిద్ధంగా వుంది.

కనకవే సిద్ధంగా లేదు. అల్లుడు ఎస్.ఐ కంటే హీనంగా తయారయి కూచున్నాడు. వీటికీ మాటికీ డబ్బు తెమ్మనడం, వేధించడం, కడుపులో వస్తువు పడ్డప్పుడు చెయ్యి చేసుకోవడం కూడా జరుగుతోంది. ఈసారి కనకం అల్లుడు థర్డ్ డిగ్రీ ఏర్పాటు చేశాడు. కనీసం పదిహేను వందలు లేకుండా ఇంటికి రావొద్దని పంపేశాడు. కనకానికి ఏం చెయ్యాలో తెలీలేదు."ఇంకో "సెటప్పుగానీ చేశా"డేమో అడగమన్నాడు భార్యని. అదేవీ లేదంది అమ్మాయి. 'మగాల్ల సెటపులు ఈళ్లకేం తెలుస్తాయి' అనుకున్నాడు కనకం. అల్లుడు దానాదీనా కనకాన్ని పోలీసు దెబ్బలు కొడుతున్నాడు.

ఇద్దరూ లేచి స్టేషను వేపు నడిచారు.

"మరేం జేద్దావనీ?" అడిగేడు సత్తిరాజు.

"అదే అర్థం అవుతుం లేదు. ఏణ్నించి దేవ్రా? వెయ్యేనా గావాలా వద్దా?"

"సరే ఆలోచిద్దాం."

"అంత కేషు ఎవడి కాళ్లట్టుకుంటే ఎవడిస్తాడు?"

తరువాత సైకిలెక్కి డ్యూటీమీద వెళ్లిపోయాడు కనకం. మధ్యాహ్నం భోజనం చేసి స్టేషను వెనకాల షెడ్డులో బెంచీమీద పడుకున్నాడు సత్తిరాజు. కనకం భోంచేసొస్తానని ఇంటికెళ్లేడు.

"ఏం బాబూ ఆయిగా తొంగున్నావా?" తల దగ్గిర కూచుంటూ అడిగాడు నారాయణ.

"లేదెహె."

"రాజుగాదు ఏం జేసేడో ఎరుగుదువా? మూడొందలన్నాడా? అప్పటికే నావిగాడికి రెండొందల దాకా దాటేశాడంట. ఇప్పుడే ఆడూ పట్టుకొచ్చి ఇచ్చేడు."

నవ్వేడు సత్తిరాజు.

## భారతదేశం కోసం జైలు శిక్ష అనుభవించిన జర్నలిస్ట్

ఆయన పేరు గావ్ః ఆల్ ఫ్రెడ్ 'హెరాల్డ్ ఆఫ్ రివోల్ట్', 'జస్టిస్' అనే ఆంగ్ల పత్రికల సంపాదకుడు ఈయన. 1907లో లండన్‌లోని 'ఇండియా హౌస్'లో జరిగిన 1857 నాటి స్వాతంత్ర్య సమరం అర్థ వార్షికోత్సవం సభలో వినాయక్ దామోదర్ సావర్కార్ ఇచ్చిన తార్కికమైన ఉపన్యాసం విన్నాడు ఈ బ్రిటిష్ జర్నలిస్ట్. అంతే! ఆ మరుక్షణం నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వబడాలని సమర్థించే వాళ్ళలో గావ్ః ఆల్ ఫ్రెడ్ ఒకడయ్యాడు.

వీరసావర్కార్ '1957 స్వాతంత్ర్య సమరం' గ్రంథం రాస్తే, బ్రిటిష్ ప్రభుత్వం ఆ గ్రంథాన్ని ప్రచురణ కాకుండానే బ్యాన్ చేసి జప్తు చేసింది. అప్పుడు అచంచలమైన ధైర్య సాహసాలతో ఈ బ్రిటిష్ జర్నలిస్ట్ 'గావ్ః ఆల్ ఫ్రెడ్ బ్రిటిష్ ప్రభుత్వం ధోరణిని తీవ్రంగా విమర్శిస్తూ సావర్కార్‌ని సమర్థిస్తూ తన పత్రికలో రాసాడు. ఈ కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం కోపాగ్నులు ఈ బ్రిటిష్ జర్నలిస్టు మీద కూడా కురిపించింది. ఈ కారణంగా గావ్ః ఆల్ ఫ్రెడ్‌ని బ్రిక్స్టన్ జైలులో పడేసింది బ్రిటిష్ ప్రభుత్వం. ఆ తర్వాత గావ్ః ఆల్ ఫ్రెడ్ మీద ఆంగ్ల ప్రభుత్వం బేలీ కోర్టులో విచారణ జరిపింది. అప్పుడు ఆ కోర్టులో గావ్ః ఆల్ ఫ్రెడ్ బహిరంగంగా భారతదేశం స్వాతంత్ర్య పోరాటాన్ని సమర్థిస్తూ మాట్లాడాడు.

—యస్. లక్ష్మివిద్య, మద్రాసు—26

"ఆడి దశ బావుంది. పండగ సీజను. సాయింత్రానికి వెయ్యాజేసేవోడు." ముక్కు చివర బీడీ అంటుకున్నట్టు చటుక్కున లేచి కూచున్నాడు సత్తిరాజు. నారాయణ కబుర్లలోకి దిగేడు. సగం సగం వింటూ కూచున్నాడు సత్తిరాజు.

"నీకివ్వలేదా!"

"ఏవిటి?"

"బుర్రగాని ఇక్కడ లేదా? ఇందాకట్నించి నే 'చెప్పేదిండం లేదన్నమాట"

"లేదు" అన్నాడు సత్తిరాజు. నారాయణ ఇష్టంగా రెండు బూతులు తిట్టేడు. నారాయణ మాట్లాడుతున్నంతసేపూ సత్తిరాజు ఆలోచిస్తూనే ఉన్నాడు. చటుక్కున జ్ఞానోదయం అయింది. చోరీ కేసులో దొరికిన వస్తువులు మా కక్కర్లేదని వెళ్లి పోయినంత సంతోషంగా ఉంది సత్తిరాజుకి.

"మాటారే" అని మొదలెట్టేడు సత్తిరాజు. మాటాడకుండా విన్నాడు నారాయణ. కాసేపు ఆలోచించి సరే నన్నాడు.

"రాత్రి డ్యూటీ ఎవరిది?"

"ఎవడయితేనేం. అయన్నీ నాకొదిలెయ్" కాసేపు కూచుని నారాయణ బయటికీ సత్తిరాజు నిద్రలోకీ వెళ్లిపోయారు.

చీకటి పడుతోంది. బయట కంటే ముందు స్టేషన్లోకి చీకట్లు ఒచ్చేయి. వెనకాల షెడ్డులో చీకటి. ఉక్కగా ఉంది. స్టేషను వెనక గుమ్మం లోంచి లైటు పడుతోంది. సత్తిరాజూ, నారాయణా సిగరెట్లు వెలిగించి అగ్గిపెట్టె అందించారు. సర్రున పుల్లగీసి బీడీ వెలిగించాడు రాజు. పుల్లి వెలుగులో వాడి మొహం చెమటతో మెరిసింది. ఉంగరాల జుట్టూ, కొంచెం ఉబికిన కళ్ళూ చప్పి దవడలూ, సన్నగా నరంలా ఉంటాడు రాజు. కాసేపు సత్తిరాజు, కాసేపు నారాయణ మాట్లాడేరు. అంతా విని రాజు నవ్వేడు.

"నేనక్కడక్కడే ఉంటాను. ఏదవ్వేషాలు ఏస్తే తెలుసుగా, నీ కాళ్లతో నువ్వు వళ్ళేవు. నీ చేతుల్తో నువ్వు తిన్లేవు."

"నాకు తెలుసుగురూ" అన్నాడు రాజు.

"మరేం జేద్దాం?" అన్నాడు సత్తిరాజు.

రాజు ఆలోచిస్తూ వివరంగా చెప్పేడు. వాడి తెలివి తేటలకి మెచ్చుకుంటూ కితాబుగా "దొంగ తొత్తు కొడక" అన్నాడు నారాయణ.

మర్నాడు మధ్యాహ్నం వరకూ కనకానికి సత్తిరాజు కనిపించలేదు. మధ్యాహ్నం ఇద్దరూ షెడ్డులో కూచున్నారు. సిగరెట్టు వెలిగించి కనకం భుజం మీద చెయ్యేసి చెప్పేడు సత్తిరాజు.

"నువ్వారికే ఇదై పోకు. రేపుదయానికి ఏదో ఏర్పాటు చేద్దాం"

"ఎక్కణ్ణించి!"

"నే జెప్తాగా. నువ్వుండు"

స్వహస్తాలతో సాధ్యమైనంత చిన్న ముక్కలుగా అల్లుణ్ణి తరగాలనిపించింది కనకానికి.

తాత్కాలికంగా "ఎవడికి పుట్టేశాడో గాని ఎధవ" అనుకుని ఊరుకున్నాడు.

షెడ్డులో మళ్ళీ చీకటి పడింది. మరి కాసేపు చూసి నారాయణా, సత్తిరాజూ లేచేరు. బయటికి నడుస్తూ లాకప్పు దగ్గర ఆగి తలూపేడు నారాయణ. ఇద్దరూ సైకిళ్ళెక్కి కాళ్ళు నేల మీద మోపి నుంచున్నారు. ఓ నిమిషం తరువాత చెమట తుడుచుకుంటూ రాజు వచ్చేడు.

"ఓలక్ష్మి దగ్గిరికి రండి. కొత్త సినిమా రిలీజు" అన్నాడు.

"పద"

రాజు చకచక నడుచుకుంటూ ముందు వెళ్ళేడు. సైకిళ్ళ మీద సినిమా హాలు దగ్గిరికి చేరేరు ఇద్దరూ. హాలు దగ్గిర యుద్ధంలా వుంది. హీరో అట్ట బొమ్మకి పెద్ద దండ వేలాడుతోంది.

సైకిళ్ళు స్టేండులో పెట్టి ఇద్దరూ సిగరెట్లు వెలిగించి నుంచున్నారు. రాజు వానపాములా జనం లోకి జారడం వాళ్ళు గమనించలేదు. ఇరవై నిమిషాలు తరువాత సత్తిరాజు అన్నాడు.

"అదుగోరా లంజికొడుకు"

తరువాత మరో గంటపైగా రాజుని వాళ్ళు చూస్తూనే ఉన్నారు. ఇద్దరూ మధ్యలో చిరునవ్వులు పంచుకుంటూ, సోడాలు తాగుతూ ఉండిపోయారు. అనర్గళంగా ఆశు పద్యాలు చెబుతున్న రామకృష్ణుణ్ణి చూస్తున్న గురువుల్లాగ ఇద్దరూ, రాజు జనం మధ్య నుంచి పడుగుపేకలాగ కళాత్మకంగా తిరుగుతూ జేబుల బరువులు తగ్గించడం చూస్తూ ఉండి పోయారు. ఉభయ గోదావరి జిల్లాల్లో రాజు లాంటి కళాకారుడు లేడనే నిర్ణయానికి వచ్చేరిద్దరూ. ఇద్దర్నీ దాటుకుంటూ రాజు మెల్లిగా అన్నాడు.

"పదండి పోదాం"

ముందు రాజూ, వెనక నారాయణ, సత్తిరాజు కొంతదూరం నడిచేరు. సందు మలుపులో ఆగేడు రాజు. తడిచేత్తో జేబులోంచి రెండు పర్సులూ, మూడు చిన్న నోట్ల కట్టలూ ఇచ్చేడు.

"సరే నువ్వు పద. చికెన్ పొట్లం కట్టించుకుని వస్తాం" అంటూ సత్తిరాజు సైకిలెక్కేడు.

నారాయణ వెనకాల బయలుదేరేడు. ఓ అర గంట తరువాత షెడ్డులో ముగ్గురూ కూచుని ఉన్నారు. రాజు చికెన్ కొరుకుతున్నాడు.

"ఎంతయింది గురూగారూ!"

"విన్నా ఇవాళా వెయ్యి దాటింది"

"కొత్త రిలీజు గదండీ!"

ఉదయం పది గంటలకి సత్తిరాజూ, కనకం కేంటీన్‌లో కూచున్నారు. కనకం మొహం మొన్నటి అప్పడంలా వుంది. ఇద్దరూ సిగరెట్లు వెలిగించాక జేబులోంచి డబ్బు తీసి ఇచ్చాడు సత్తిరాజు. డబ్బు చూసి నోరు తెరిచాడు కనకం. సిగరెట్టు టీ లో పడింది.

"ఎక్కడిదిరా!"

"తరువాజ్జెప్తాలే. నీకు దెలీని విద్యేటీ! ముందు అమ్మాయి కిచ్చి మధ్యాహ్నం బస్సుకి పంపించు"

కనకం మొహం విప్పారి పోయింది. డబ్బులు జేబులో పెట్టుకుని కృతజ్ఞతా పూర్వకంగా ప్రేమగా అన్నాడు.

"యెదవ లంజి కొడకా"

☆

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి
భీమ సిమెంట్